
జీవనకెరటాలు
కైపతూరి కృష్ణయ్య



**రచయిత కేకలతూరి క్రిష్ణయ్య వారి సతీమణి కె.వి. రత్నమ్మ**

రచయిత చిత్తూరు జిల్లాలో పాకాల మండలం, శంఖంపల్లె గ్రామంలో 02.05.1938 వ తేదీన కీర్తిశేషులు నాగమ్మ, పాపయ్య దంపతులకు జన్మించారు. వీరికి రచయిత ఆఖరి ఎనిమిదవ సంతానం. చిన్నతనం నుండి ఎన్నో కష్టనష్టములుకోర్చి వివిధ ప్రాంతాలు తిరిగి హైస్కూలు చదువు 1956లో పూర్తి చేసినారు.

కుటుంబ పరిస్థితుల ప్రభావం వలన 1956 నుండి జీవితం మనుగడకు పోరాటం ఆరంభించి ప్రభుత్వ ఉద్యోగాలు అందుబాటులో ఉన్నా రుచించక హైదరాబాదులో ప్రైవేటు ఇంజనీరింగ్ నిర్మాణ పనులే చేయు కంపెనీలో ఉద్యోగంలో చేరారు. సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ నిర్మాణ పనులలో నిర్విరామ కృషితో, జ్ఞానభివృద్ధిగాంచుతూ, దినదినాభివృద్ధి చెందుతూ ఇంజనీర్ స్థాయికి ఎదిగారు. దేశవిదేశాలలో 50 సంవత్సరములకు పైగా ఎన్నో ప్రాజెక్టులు పూర్తి చేశారు.

అదియును కాక ఉద్యోగంరిత్యా, విహారాయాత్ర రీత్యా దుబాయి, నేపాలు, శ్రీలంక, సింగపూరు, మలేషియా మరియు యూరప్ దేశాలు సందర్శించారు. చిన్నప్పటి నుండి క్రీడానుభవము మెండుగా ఉంది. ఈ విజ్ఞానానికి తన అనుభవరంగం మేళవించి అక్షరరూపం దాల్చితే సమాజానికి ఉపయోగపడుతుందని రచనా వ్యాసంగం ఆరంభించారు. ఇది దైవప్రేరణగా భావించి ఈ క్రింది రచనలు చేశారు.

1. దేశవిదేశీయాత్ర విశేషాలు, 2. భారతీయ యోగ సమ్మేళనం
3. సత్సంగ సంకలనము, 4. విశ్వవిఖ్యాత బలాఢ్యులు (తెలుగు, ఇంగ్లీషు)
5. సృష్టిసమన్వయం–క్రమశిక్షణ

# జీవన కెరటాలు

## స్వీయ కథా స్రవంతి

**కేకలతూరి కృష్ణయ్య**

: : చిరునామా : :

ఇంటి నెం : 8-3-678/46, ప్రగతి నగర్,

యూసఫ్‌గూడ, హైదరాబాద్ - 500 045.

ఫోన్ నెం : 040 - 2374 7172 , సెల్ నెం. 93940 33678

# జీవన కెరటాలు

# Jeevana Keratalu

By
**KEKALATHURI KRISHNAIAH**

**Author**
6th Book,
Ist Edition
November, 2010

Copies : 1000
Price : Rs. 200/-
Pages : 512

D.T.P. Page Making
**Chandu-9849457155**

Cover Page Design
**Pardha Saradhi**
Lordly Digital - **98485 16896**

Printed at :
**Accurate Printers,**
Himayat Nagar, Hyderabad.
Tel : 040 -27608463

Copies Available in
**Vishalandhra , All Important Book Shops &**
H.No. 8-3-678/46, Pragathi Nagar,Yousufguda, Hyderabad - 500 045.
Ph : 040 -2374 7172 Cell : 93940 33678

## COPY RIGHTS

All rights reserved. No part of this publication may be reproduced, stored, in any electronic or mechanical form including photo copy, recording or other wise, with out prior written permission of the writter

# శ్రీ గణేశ ప్రార్థన



తుండమునేక దంతమును దోరపు బొజ్జయు వామహస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండొక గుజ్జు రూపమును కోరిన విద్యలకిల్ల నొజ్జయై
యుండెడి పార్వతీ తనయ యోయి గణాధిప నీకు మ్రొక్కెదన్

# గురు ధ్యానము

గురుర్బ్రహ్మా గురుర్విష్ణు: గురుర్దేవో మహేశ్వర:
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీ గురువేనమ: ॥

గురువే సర్వ లోకానాం భిషజే భవరోగిణామ్
నిధియే సర్వ - విద్యానాం దక్షణా మూర్తియే నమః॥

అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయ
చక్షుర్ నిమీలితం యేన తస్మై శ్రీ గురువే నమ:

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరా చరమ్
తత్పదం దర్శితం యేన, తస్మై శ్రీ గురువే నమ:

బ్రహ్మానందం పరమ సుఖదం కేవల జ్ఞాన మూర్తిం
ద్వద్వాతీతం గగన సదృశం తత్వమశ్యాది లక్ష్యం
ఏకం నిత్యం విమల మచలం సర్వధీ సాక్షి భూతం
భావాతీతం త్రిగుణ రహితం సద్గురుం తం నమామి

# ముందుమాట

ఈ " **జీవన కెరటాలు** " పుస్తకం నేను వ్రాసిన పుస్తకాలలో ఆరవది. నా వయస్సు ఇప్పడు 72 సంవత్సరాలు పూర్తి అయినవి. నా అనుభవాలు ఇంకా కొంత కాలం తర్వాత వ్రాద్దామనుకున్నాను. ఒక సంవత్సరం క్రితం నేను రచించిన " భారతీయ యోగ సమ్మేళనం" పుస్తకావిష్కరణ సభకు శ్రీ కాకాని రామ్మోహన్ రావు గారు రావడం జరిగింది. వీరు ప్లానింగు కమిషన్, ఢిల్లీలో డిప్యూటి సలహాదారుగా పనిచేసి విశ్రాంతి తీసుకున్నారు. ప్రస్తుతం BREAD ( Basic Research Education and Development) Society కార్యదర్శిగా పనిచేస్తు న్నారు. ఇది స్వచ్ఛంద సేవా సంస్థ. దీనిని హైదరాబాద్‌లోని సి.సి.ఎమ్.ల్యాబ్స్ స్థాపకులు, మాజీ డైరెక్టరు డాక్టరు పి.ఎమ్ భార్గవ గారు సొసైటీ ఆరంభించారు. ప్రస్తుత అధ్యక్షులు కూడా వీరే. గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ 85 శాతం మార్కులు పొందుతున్న బీద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసి, ఇతర సౌకర్యములు కూడా ఏర్పాటు చేశారు. పెద్ద చదువులు చదివేటట్లు సహాయం చేస్తున్నారు. మన రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో విస్తారంగా విద్యార్థులకు తోడ్పడుతున్నారు.

శ్రీ రామ్మోహన్‌రావు గారు పుస్తకావిష్కరణ సభకు వచ్చినప్పడు, నా జీవితం గురించి వక్తలు చెప్పడం విన్నారు. అంతేగాక నేను వ్రాసిన పుస్తకములను స్కూళ్ళ లైబ్రరీల గురించి పంపాను. వాటిని వారు చూశారు. తర్వాత మోహన్‌రావు గారు 2,3 సార్లు నాకు ఫోన్ చేసి మీ జీవితానుభవాల గురించి వ్రాయండి, సమాజంలో చాలామందికి స్ఫూరిదాయకంగా ఉంటుంది, బాగా ఉపయోగపడుతుంది అని అన్నారు. మరియు " మీరు బీధ కుటుంబంలో చిన్న పల్లెలో జన్మించి, చిన్న వయసు నుండి ఎగిసి పడే కెరటాలకు ఎదురొడ్డి, హైస్కూలు వరకే చదివి, జీవిత సమరంలో గుమస్తాగా, పోలీసుగా, వ్యవసాయదారుడిగా, వైద్యుడిగా, సూపర్‌వైజర్‌గా, ఇంజనీరుగా ఎదిగి మన

దేశంలోను, విదేశాలలోను వివిధ దేశాల సలహాదారులతో పనిచేసి, కాంట్రాక్టరుగా, వ్యాపారవేత్తగా స్థిరపడి, ఎన్నో విజయాలు సాధించి, ఎందరికో మార్గ దర్శకమైన మీ అనుభవాలు పుస్తక రూపంలో తీసుకొస్తే చాలా మందికి ఉపయోగపడుతుందని"అన్నారు.

ఆ ప్రోత్సాహంతో " జీవన కెరటాలు" పుస్తకం ఆరభించినను. నాకు చిన్న వయసు నుండే డైరీ వ్రాసే అలవాటు ఉంది. ప్రస్తుతం నా వద్ద 45 డైరీలున్నాయి. వాటి సహాయంతో మరియు చిన్నప్పటి నుండి మనసులో ఉన్న తీపి, చేదు జ్ఞాపకాలను వెలికి తీస్తూ యదార్థ విషయాలు సమాజానికి ఉపయోగపడే విధంగా వ్రాసే ప్రయత్నం చేశాను. నా సుదీర్ఘ జీవిత గాథ వ్రాస్తే చాలా పెద్ద గ్రంథమే అవుతుంది. కాబట్టి నా జీవితం గురించి క్లుప్తంగా వ్రాస్తూ, ముఖ్య సంఘటనలు, ఇతరులను ఆలోచింపచేసేవి మాత్రమే తీసుకొని ఇందులో పొందుపరిచాను. దైవానుగ్రహంతో నా జీవితం బహుముఖ అనుభవం గడించినందున ఇంకా తక్కువగా వ్రాసి పుస్తకం తగ్గిద్దామనుకున్నా కుదరలేదు. నేను ఇతర పుస్తకములు భవిష్యత్తులో వ్రాయవచ్చునేమో గాని, నా జీవితం గురించి మరలా వ్రాయలేను గదా ! అందుకే ఈ గ్రంథం కొద్దిగా పరిమాణం పెరిగింది.

ఇందులో తప్పులను మన్నించి, ఒప్పులను, మంచిని గ్రహించగలరని నమ్ము చున్నాను. నేను తెలిపిన జీవిత సత్యాలను, అనుభవాలను చదివిన వారికి కొంతైన ఉపయోగపడితే నా జీవితం ధన్యమైనట్లు భావించెదను.

ఈ పుస్తక రచనకు సహాయ సహకరాలు అందించిన శ్రీ రాజా శివానంద గారికి, శ్రీ సి. కేశవులు-చిత్తూరు గారికి, విద్వాన్ శ్రీ మునుస్వామి గారికి స్నేహితులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలతో . . .

**. . . రచయిత**

# జీవన కెరటాలు

" నిట్టూర్పు"

ఆ నిట్టూర్పులో. . .

పట్టుదలా వుంది. కృషీ వుంది.

క్రమ శిక్షణా వుంది. కార్యదక్షతా వుంది.

ఆదర్శం వుంది. ఆచరణా వుంది.

అందుకే . . .

సూర్య చంద్రులూ దోబూచులాడే నాటి పూరి పాక నుండి. . .

నేడు మూడంతస్తుల భవనంలో - హైదరాబాద్ నడిబొడ్డున . . .

కార్లూ, కనకాంబరాలతో, గంపెడు కుటుంబంతో ఆర్థిక బాధల్ని

అధిగమించి ఆనందంగా గుండె నిండా గాలి పీల్చి నిట్టూర్చడం. . .

అంటే . . .

ఒక విజయానికి శుభ సూచికం

ఒక విరామానికి సంకేతం -

నా జీవితం తెరిచిన పుస్తకం.

ఈ పుస్తకంలో ఒక్కపేజీ కూడా నల్లగా ఉండదు.

మచ్చబడిన పేజీ మచ్చుకైనా లేదు.

ఆచరించే వారికి ఆదర్శం

అనుభవించే వారికి ఆనందం.

చదివితే మీకే తెలుస్తుంది ఆ నిజం. . .

జీవిత గమనాన్ని వృత్తి పరంగా ప్రారంభిస్తున్నాను . . .

డిసెంబరు 2004లో ఒక రోజు ఉదయం ఒక ఫోను కాల్ వచ్చింది. అది కేరళ రాష్ట్రంలోని కైత్రి అనే గ్రామం నుండి వచ్చినది. ఈవిధంగా సుమారు 20 రోజుల నుండి వస్తున్నాయి. నేను వారి సమస్యకు సలహా ఇస్తూనే ఉన్నాను. వారు ధైర్యం చేసి పరిష్కరించుకో లేక పోతున్నారు. కాని ఇప్పుడు నేను కేరళ వెళ్లక తప్పేట్లు లేదు.

కేంద్ర ప్రభుత్వ సమస్త పవరు లైను నిర్మించే పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారికి సంబంధించిన మైసూరు - కోజి కోడ్ 400 కె.వి. లైను 210 కి.మీ సుమారు 10 మాసముల నుండి మా కంపెని టీమ్ సర్వే చేస్తున్నారు. అంతాపూర్తి చేసేవారు. కానీ ఎత్తైన కొండల మీది నేషనల్ హైవే ప్రక్కన కైత్రి అనే గ్రామం దగ్గర రెండు పెద్ద కోనలు (వ్యాలీలు) ఉన్నాయి. కోనలలో దిగి అవసరమైన చోట పాయింట్ (గుర్తు) తీసుకొని రెండు వైపుల నుంచి వచ్చిన లైను కలిపితే పని పూర్తి అవుతుంది. ఆ వ్యాలీలో దిగడానికి ఆ టీములో ఎవ్వరూ ధైర్యం చేయలేక మూడు వారముల నుండి నాకు ఫోన్ చేస్తున్నారు.

నేను హైదరాబాదు నుండి బయలుదేరి బెంగుళూరు, మైసూరు ద్వారా సాయంత్రం 5 గంటలకు కైత్రి చేరుకున్నాను. మా సర్వే టీమును తీసుకొని జీపులో ఆ వ్యాలీ చూడడానికి వెళ్ళాను. వాహనం రోడ్డు మీదే పెట్టి 300 మీటర్లు నడిచి లైను పాయింటు దగ్గరకు వెళ్ళాను. అక్కడ వ్యాలీ, ఆ పరిసరాలు చూసుకొని హోటలుకు వచ్చేసినాము. మరుసటి రోజు ఉదయం నేనే స్వయంగా ఆ వ్యాలీలో దిగవలెను. అప్పుడు నా వయస్సు 66 సంవత్సరాలు. ఉదయం ఆ ప్రాంతపు వ్యక్తులు అడవిలో తిరిగిన అనుభవమున్న ఇద్దరిని తీసుకురమ్మన్నాను. ముందుగా సమస్య ఉన్న ప్రదేశం గురించి, ఆ పరిసరాల గురించి తెలుసుకోవడం అవసరం.

కేరళ రాష్ట్రంలోని అడవులను పడమటి కనుమలు అంటారు. శ్రీశైలం, తిరుపతి అడవులను తూర్పు కనుమలు అంటారు. కేరళ అడవులు చాలా దట్టమైన చెట్లు, ముళ్ళ పొదలు ఉంటాయి. అక్కడక్కడా బండలు, గుండ్లు కనబడినా ఎక్కువగా మంచి సారవంతమైన ఒండ్రుమట్టి ప్రాంతం ఉంటుంది. చాలా మంది ప్రజలు

కొండల మీద, పరిసరాల్లో ఇళ్ళు కట్టుకుంటారు. ఆ నేలలో మిరియాలు, లవంగాలు, యాలకులు ఇతర మసాలా దినుసులు, తేయాకు తోటలు, కాఫీ తోటలు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో నేల మీద సూర్యరశ్మి పడక సంవత్సరం పొడవునా తేమ ఉంటుంది. అటువంటి ప్రాంతంలో జలగలు ఎక్కువగా ఉంటాయి. ఇంత వరకు జలగలను నీళ్ళలోనే చూశాను. కానీ అక్కడ చెట్ల మీద, పొదలలో నేల మీద తిరుగుతుంటాయి. మనం వెళ్లినప్పుడు ఆ జలగలు చెట్ల మీద నుండి మనుషుల మీద, జంతువుల మీద దూకడం, నేలమీది నుంచి మన కాళ్ళ మీద ఎక్కడం చేస్తాయి. వ్యక్తి మీదకి వచ్చినప్పుడు మనకు తెలియదు, చీపురు పుల్ల లావు ఉంటాయి. రక్తం తాగిన తర్వాత మన చిటికిన వేలంత లావు అవుతాయి. బూడిద పూసుకున్న శరీర ప్రాంతంలో జలగలు అంటుకోవు అంటారు. ఆ అడవిలో జంతువులు,పాములు ఉంటాయి. వనమూలికలు సమృద్ధిగా ఉన్నాయి. అక్కడ చాలా ప్రాంతాలలో ఆయుర్వేద చికిత్సాలయాలు, ప్రత్యేక ప్రైవేటు వన మూలికల తోటలు ఉన్నాయి.

ఆ మరుసటి రోజు ఇద్దరు ఆ గ్రామ వ్యక్తులను తీసుకొని ఉదయం సుమారు 10 గంటల సమయంలో మేము అందరము అక్కడకు వెళ్ళాము. మా టీము వ్యక్తులు ఆరుగురు, పవరు గ్రిడ్ ఉద్యోగులు ఇద్దరు అక్కడ ఉన్నారు. నేను ఇద్దరి వ్యక్తులను తీసుకొని ఆ కోనలోనికి వెళ్ళడానికి తయారైనాము. దిగడానికి వాలు (స్లోప్) ఎక్కువగా ఉన్నది. మెత్తటి మట్టి వ్యక్తి దిగుతూ పడకుండా నిలదొక్కుకోవడం చాలా కష్టము. కాబట్టి చేతిలో కర్రపట్టుకొని నేలను కర్రతో నేల మీద ఊనుకొంటు నడవవలెను. మూడు కర్రలు కొట్టి, నాకు కూడా ఒక కర్ర ఇచ్చారు. మాకు కుడి ప్రక్కన లోతు మట్టి కొట్టుకు పోయిన అఖాతం ఉంది. దాని అంచునే జాగ్రత్తగా దిగవలెను. వాళ్ళు ముందు వెళుతూ, కొమ్మలు, తీగలు కొట్టి దారి చేసుకుంటూనే తీసుకెళుతున్నారు.

## ప్రమాదకరమైన వ్యాలీలో దిగుట :

నేను దిగడం ఆరంభించగానే రామ, రామ. . . అని జపం మొదలు పెట్టాను. వారి వెంబడి నడుస్తున్నాను. బాగా చెమట పట్టి బట్టలు తడిచిపోయాయి. సుమారు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=187**